క్లుప్తంగా

రేపు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

అడవిదేవులపల్లి : ఈనెల 4తేదీన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ మహమ్మద్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30గంటలకు మండల శాఖ అధికారులు, గౌరవ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

త్రిపురారం లో నేడు

త్రిపురారం : నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆలివేలు మంగమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభ ముతున్నట్లు, ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో పాటుగా వివిధ శాఖ ల అధికారులు పూర్తి స్థాయి నివేదికతో హాజరుకావాలని తెలిపారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



స్పెషల్ క్యాంపులో పాల్గొన్న వలంటీర్లు

మిర్యాలగూడ అర్బన్ : కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు ఆదివారం కొనసాగింది. దీనిలో భాగంగా యాగ్దార్‌పల్లిలో పలు వీధుల్లో కంపచెట్లు, చెత్తను తొలగించి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటరమణ, ఐక్యూసీ కో ఆర్డినేటర్ రీమిరెడ్డి పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం పదిగంటలకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని మండల శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి తెలిపారు. సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మెన్ , సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని గ్రామ శాఖల భాద్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

కొండమల్లేపల్లి : మండలంలోని చింతకుంట్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ రుద్రమ్మశ్రీను ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వెంకటమ్మ, శివ, మాదారు, దాసరి శంకరయ్య, దాసరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

తులసీరాం నాయక్‌కు నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ అర్బన్ : అనారోగ్యంతో ఎఫ్‌సీఐ హమాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోతు తులసీరాం(85) ఆదివారం మృతిచెందారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో చైర్మన్ తిప్పన విజసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ నాయక్, తదితరులు నివాళులర్పించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కొండమల్లేపల్లి : మండలంలోని చెన్నంనేనిపల్లి గేటు వద్ద ఆదివారం ఐదు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ వీరబాబు తెలిపిన ప్రకారం.. పోలీసు పెట్రోలింగ్‌లో భాగంగా ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదకరంగా బావులు





పర్వేదుల - పెద్దవూర రహదారికి ఆనుకుని ఉన్న బావులు

- కానరాని హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు
- ఆందోళనలో వాహనదారులు

పెద్దవూర : మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం బీటీ రహదారులు నిర్మించింది. కానీ రహదారులను ఆనుకుని ఉన్న ప్రమాదకరమైన బావులకు మాత్రం రక్షణ గోడలు నిర్మించడం మరిచిపోయారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పర్వేదుల నుంచి నాయినవానికుంట తండా, నాయినవానికుంట గ్రామాల మీదుగా మండల కేంద్రమైన పెద్దవూరకు



ప్రమాదకరంగా ఉన్న బావి

ఎనిమిదేళ్ల కిందట రూ.1.20కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు వేశారు. నాయినవానికుంట తండా సమీపంలో నాలు ప్రదేశాల్లో వ్యవసాయ బావులు రోడ్డు అంచును ఆనుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. ఒకే ప్రదేశంలో రోడ్డుకు రెండువైపులా రెండు బావులు ఉన్నాయి. అదేవిధంగా తంగెళ్లతండా - పాల్తీతండా రహదారిపై ఇరువైపులా రెండు పెద్ద పెద్ద బావులు ఉన్నాయి. బావులు ఉన్న ప్రదేశాల్లో పెద్ద మూలమలుపులు ఉండటంతో దగ్గరికి వచ్చే దాకా ఆబావులు కనిపించవు. పైగా వీటికి ఎలాంటి రక్షణ గోడలను ఏర్పాటు చేయలేదు. ఈ రహదారులపై నిత్యం పాఠశాల బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు, ద్విచక్ర వాహనాలు వెళ్తుంటాయి. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందికరంగా ఉంటుంది. రోడ్డుపై మేతకు వెళ్లే పశువులు ఒకదానితో మరొకటి పొట్లాడుకుంటూ బావుల్లో పడిన ఘటనలూ ఉన్నాయి. ఒక్కో బావి 30నుంచి 40 అడుగుల లోతులో ఉన్నాయి. అధికారులు స్పందించి బావులకు రక్షణ గోడలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏపల్లి మండలానికి చెందిన పలువురు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, ఇద్దయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ బలోపేతానికి సహకరిస్తా



పీఆర్‌టీయూ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాయకులు

మిర్యాలగూడ : నియోజకవర్గంలో పీఆర్‌టీయూ బలోపేతానికి సహకరిస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో చర్చించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం తీసుకున్న నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. పీఆర్‌టీయూ తీసుకున్న నిర్ణయాలే శరణ్యమని వ్యక్తిగత అభిప్రాయాలు ముఖ్యం కాదన్నారు. తప్పు చేసిన వారిని ఎప్పుడైనా శిక్షించే అధికారం సంఘానికి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర పత్రికా సంపాదక వర్గ సభ్యులు నర్సింహానాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కాశీయాదవ్, గోపినాయక్, మదార్, తదితరరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా

- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి



తిమ్మారెడ్డిగూడెంలో పాదయాత్ర చేస్తున్న బీఎల్‌ఆర్

వేములపల్లి : ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్‌ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'హాథ్‌సే హాథ్ జోడో' యాత్రలో భాగంగా చేపట్టిన పాదయాత్ర ఆదివారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెం, అన్నపురెడ్డిగూడెం, శెట్టిపాలెం గ్రామాలకు చేరుకోగా బీఎల్‌ఆర్ మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి వేములపల్లి మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఏడు రోజులపాటు 150 కిలోమీటర్ల మీ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోని వారి సాదకబాధకలను తెలుసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఎలాంటి పదవులు లేకుండానే తన సొంత ఖర్చులతో పేదింటి ఆడబిడ్డల వివాహాల సమయంలో పెళ్లి కానుక, ఈశ్వరబంధం, వైకుంఠ ధామం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. తాను చేపట్టిన కార్యక్రమాలను కొందరు కాపీ కొట్టి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ వీరయ్య, వెంకటయ్య, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, కిరణ్‌రెడ్డి, మధు, కోటేష్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, సత్యం, సుధాకర్, నగేష్, పెదమాం చంటి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పోటీలు



తిరుమలగిరి : పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి



గుర్రంపోడు : బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న కరుణాకర్‌రావు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ఎద్దుల పందేలు నిదర్శనంగా నిలుస్తాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల ఎద్దుల పందేలను ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఆంధ్ర రాష్ట్రంలోనే ఎద్దుల బండ లాగుడు ప్రదర్శన పోటీలు నిర్వహించేవారని, క్రమేణ తెలంగాణ రాష్ట్రంలోనూ పెద్ద ఎత్తున ఈ పందేలను నిర్వహించడం గర్వకారణమన్నారు. పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మానవజాతికి సమానంగా పశువులను కూడా పోషించాలని పేర్కొన్నారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించటానికి పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జెడ్పీటీసీ సూర్యాభాష్యానాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు అల్లి పెద్దిరాజుయాదవ్, కేవీ రామారావు, పాండురంగారెడ్డి, రమణరాజు, నాగేండ్ల కృష్ణారెడ్డి, సుందర్‌రెడ్డి, లింగయ్య, సంజీవరెడ్డి, బిచ్యానాయక్, రామకృష్ణనాయక్, రాంరెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో సీతారామచంద్ర స్వామి కల్యాణమహోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఎడ్ల పందేలను బీఆర్ఎస్ జిల్లా నాయకులు వెలగపూరి కరుణాకర్‌రావు ప్రారంభించి మా ట్లాడారు. జాతరలు, కల్యాణమహోత్సవాల సందర్భంగా ఎడ్లపందేలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం మంచి సాంప్రదాయమన్నారు. పోటీలు గ్రామీణ యువతలో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. మొదటి బహుమతిగా వెలగపూరి కరుణాకర్‌రావు రూ.10,016, రెండో బహుమతి తిరుగుడు లింగారెడ్డి రూ.8000, మూడో బహుమతి కొప్పోలు గ్రామ బీజేపీ శాఖ రూ.6000లను, నాల్గో బహుమతిని ఐతగోని కృష్ణగౌడ్ రూ.4000లను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి, కృష్ణగౌడ్, రాంబాబు, బైరు శంకర్, పాల్గొన్నారు.

రాం నారాయణ సేవలు మరువలేనివి



దుగ్గెపల్లిలో రాంనారాయణ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

త్రిపురారం : మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన రాంనారాయణ చేసిన సేవలు మరువలేనివని గ్రామస్తులు కొనియాడారు. మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు రాంనారాయణ జయంతిని గ్రామస్తులు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా రాంనారాయణ విగ్రహానికి గ్రామస్తులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వేరో సర్కిల్ భీమ్ విందు

మర్రిగూడ : రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్వేరో దీక్షే -భీమ్ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని సరంపేటలో స్వేరో సర్కిల్ టీం సభ్యులు భీమ్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరో సర్కిల్ రాష్ట్ర సలహాదారురాలు పాడపంగి రాధ, రాష్ట్ర కోకన్వీనర్ కర్రోళ్ల సత్యం హాజరై మాట్లాడుతూ స్వేరో లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు కొండగళ్ల వెంకట్, మండల ఇన్‌చార్జ్ జిల్లా అ శోక్, సైదులు, మండల అధ్యక్షుడు నారపాక సైదులు, వెంకటేష్, నందిని, శిరీష, వెంకటేష్, ప్ర తిభ, జగన్, మధు, మల్లేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం అమలు చేయాలి



మాట్లాడుతున్న అంబటి సోమయ్య

త్రిపురారం : వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఐఎస్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఐఎన్‌టీయూసీ త్రిపురారం మండల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తలు అదాని, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని చెప్పి మాటతప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్యను త్రిపురారం సంఘం అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ యూత్ జిల్లా అధ్యక్షుడు నాగయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, అంబాజీ, నర్సయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

వేములపల్లి : నేటి నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ ఆదివారం అన్నారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని వేములపల్లి మోడల్ స్కూల్ సెంటర్‌లో శెట్టిపాలెం, వేములపల్లి మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు 240 మంది, అదేవిధంగా రావులపెంట పరీక్షా కేంద్రంలో తడకమళ్ల, సల్కునూరు, ఆమనగల్లు, రావులపెంట పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు మొత్తంగా 360 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. కేజీబీవీ విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

మాడుగులపల్లి : పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో మాడుగులపల్లి, ఆగా మోత్కూర్, ఇందుగుల, కన్నెకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు నిర్ణీత సమయం కంటే గంటముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు త్రిపురారం ఎంఈఓ బాలాజీనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో 380మంది విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సమయం కంటే అర్ధగంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి



అడవిదేవుపల్లి : సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



మిర్యాలగూడ అర్బన్ : పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతిని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుండు శ్రీరాములుగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, జెరిపోతుల రాములుగౌడ్, వెంకన్నగౌడ్, సీతారాములుగౌడ్, రాములు, వెంకటేశ్, చంద్రయ్యగౌడ్, సైదులుగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు పరశురాములు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రాంబాబు, పోషయ్య, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, కనకయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల లింగస్వామిగౌడ్ అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతి చెందాడు. దీంతో ఆ గ్రామానికి చెందిన ఉయ్యాల ఇంటిపేరు గల వారందరూ కలిసి రూ.31 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల లింగయ్యగౌడ్, ఉయ్యాల నాగరాజుగౌడ్, ఉయ్యాల గణపతి, ఉయ్యాల శేఖర్, ఉయ్యాల లక్ష్మయ్య, సురేష్, భాస్కర్,పాల్గొన్నారు

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన పగిడిమర్రి యాదయ్య, పగిడిమర్రి రామలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి రూ.10వేల చొప్పున ఆర్థికసాయాన్ని నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, స్థానిక సర్పంచ్ గోలి నర్సిరెడ్డి ద్వారా ఆదివారం అందజేశారు. మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జగాల్‌రెడ్డి, గుండెబోయిన నరసింహ, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, సింగం సత్తయ్య, సైదులు, పరమేష్, పవన్, పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భకులు

గుర్రంపోడు : శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామలక్ష్మణా సమేత రథాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కళాబృందాల డప్పు వాయిద్యాలు, మహిళలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామస్తులు తమ ఇళ్ల వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. రథోత్సవాన్ని గ్రామ సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి ప్రారంభించారు.

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దర్వేశిపురం ఆలయ సమీపంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 24గంటల ఉచిత విద్యుత్, పల్లె పల్లెకు స్వచ్ఛమైన మంచినీరు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ అందిస్తున్నారన్నారు. త్వరలో డబుల్ బెడ్ రూం ఇళ్లను అందిస్తామన్నారు. అంతకుముందు రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ర్యాలీగా ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్వేశిపురం మాజీ సర్పంచ్ కడమంచి మల్లయ్యతోపాటు 100 కుటుంబాలు, బోయినపల్లి గ్రామానికి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నలగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, మహిళా అధ్యక్షురాలు మర్రి రేణుక, స్థానిక సర్పంచ్‌లు అల్లుబెల్లి పూలమ్మ, అంజమ్మ, ఎంపీటీసీ శైలజసైదులు, అల్లుబెల్లి నర్సింహారెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల పండుగ



మిర్యాలగూడ అర్బన్ : దుబ్బతండాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్



దేవరకొండ : మట్టల పండుగలో పాల్గొన్న క్రైస్తవులు

దేవరకొండ : దేవరకొండ షాలోం ఆశ్రమ చర్చిలో ఆదివారం మట్టల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి పాస్టర్ మేలింగి ఆషేర్ క్లారిటన్, రెవరెండ్ మేలింగి రత్నంలు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీస్తు సందేశాలను వివరించారు. అనంతరం షాలోం ఆశ్రమ చర్చి నుంచి దేవరకొండ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేలింగి అరుణరత్నం పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్ సమీపంలో గల దుబ్బతండా వద్ద హౌజ్ ఆఫ్ ప్రేయర్ ప్రార్థన బృందం ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ప్రార్థనను ఘనంగా నిర్వహించి విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో ఎండలు తగ్గాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ధీరావ్ హన్యానాయక్, రమాబాయి, శ్రీనివాస్, సైదులు, కోటయ్య, వసంత, మంగమ్మ, దుర్గమ్మ, నాగేశ్వర్‌రావు, కోటిరెడ్డి, మున్నా. జాహీంగీర్, సైదానాయక్, వాల్యా పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల : పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం బట్టు ఐలేష్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంతం యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుత్తా సతీష్‌రెడ్డి, కోశాధికారిగా గంజి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ ఆలీ, ఉపాధ్యక్షుడిగా గంజి యాదగిరి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బొల్లోజు సాంబమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శిగా భీంపాక లింగస్వామి, సలహాదారులుగా బట్టు ఐలేష్, కుకుడాల గోవర్ధన్, మేకల సూరిబాబు, కార్యవర్గ సభ్యులుగా కొంపెల్లి మహేష్, చెరుపల్లి గోవర్ధన్, కోట ఇద్దయ్యలు ఎన్నికయ్యారు.